తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
29 అక్టోబర్ 2025






## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- రూ.8 వేల కోట్ల బకాయిలు పెండింగ్
- రంగారెడ్డి జిల్లాలోనే రూ.750 కోట్లు
- అక్టోబర్ 30న విద్యాసంస్థల బంద్
- పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- రాష్ట్రవ్యాప్త ఉద్యమం హెచ్చరిక : ఎస్ఎఫ్ఐ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కాలేజీల్లో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం బే షరతుగా తక్షణమే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) శేరిలింగంపల్లి శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు కూకట్పల్లి, చందానగర్ శాఖల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ మేరకు మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ శేరిలింగంపల్లి కమిటీ ఆధ్వర్యంలో బెల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెండింగ్ స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈనెల 30న విద్యాసంస్థల బంద్ కై డిమాండ్ చేస్తూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా%బ% ఇంజనీరింగ్, ఇతరత్రా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కనీస స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం అందించకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి దిక్కుమాలిన ప్రభుత్వ పాలన కనిపించలేదన్నారు. ఉన్నత విద్యలో ఉత్తీర్ణత సాధించినప్పటికీ పై చదువులకోసం సర్టిఫికెట్ల నిమిత్తం కళాశాలల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితేతప్ప సర్టిఫికెట్స్ ని అందజేయలేమని తేల్చి చెబుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల కాలంలో పరిస్థితి మరింతగా దిగజారిందని ఆయన దుయ్యబట్టారు. కేవలం స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ ను ఆసరాగా చేసుకుని ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, ఇది మింగుడు పడని రేవంత్ సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని తరుణ్ దుయ్యబట్టారు.

ఇప్పటికే బకాయి పడ్డ ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, మరోవైపు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోతే కళాశాలలో ఉన్న ఫలంగా మూసివేస్తామని బహిరంగంగా హెచ్చరించడం కాంగ్రెస్ పాలన దుస్థితికి నిలువెత్తు అద్దమని ఆయన అభివర్ణించారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 750 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, ముఖ్యమంత్రి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే విద్యార్థులు సహించబోరని, భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అరుణ్, జిల్లా నాయకులు వేణు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి బ్రెయిన్ డెడ్... అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి) :**



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ ఆయన వ్యక్తి అవయవాలను ఆయన కుటుంబ సభ్యులు దానం చేసిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ మేరకు మంగళవారం చందానగర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.... సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జెపి నగర్ కు చెందిన సామల పాపిరెడ్డి బెల్ కంపెనీలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య సామల లత, కుమారుడు నీరజ్ రెడ్డి, కుమార్తె కీర్తన ఉన్నారు. అయితే ఈ నెల 25వ తేది శనివారం తన ఇంటి వద్ద నుండి బయలుదేరి విధుల నిర్వహణనిమిత్తం సాధన స్కూల్ మీదుగా బెల్ కంపెనీ కి హెూండా యాక్టీవ(టిఎస్ 15 ఇయు 1346) పై వెళ్తున్న సందర్భంగా స్కూల్ ముందు రాగానే నల్లగండ్ల నుంచి ఎదురుగా వచ్చిన అపాచి బైక్ (టిఎన్ 07 బిహెచ్ 5172) వెనకాల నుంచి బలంగా ఢీ కొట్టింది. దీంతో అవేగానికి హెూండా యాక్టీవ పై ఉన్న పాపిరెడ్డి ఎగిరి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలతోపాటు చేతికి, కాలికి దెబ్బలు తగిలాయి. వెంటనే స్థానికులు దగ్గరలో ఉన్న సిటిజెన్ హాస్పిటల్ కు తరలించారు. రెండు రోజులు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో పాపిరెడ్డి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చందానగర్ ఎస్సై ఆంజనేయులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించే కేసు నమోదు చేశారు.

**అవయవాలు దానం...**

రోడ్డు ప్రమాదంలో గాయలై బ్రెయిన్ డెడ్ అయిన పాపిరెడ్డి అవయవాలు దానం చేయాలనీ మృతుడి కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకొని వైద్యులకు తెలియజేసారు. అవయవాలు దానం చేయడంవల్ల కొన్ని ప్రాణాలు కాపాడుతున్నందుకు డాక్టర్స్ తో పాటు తెల్లాపూర్ గ్రామ ప్రజలు హార్షం వ్యక్తం చేసారు.



## రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో రానున్నది ప్రజాహితమైన బిఆర్ఎస్ ప్రభుత్వమేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె నగరంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో ప్రత్యేకంగా సమావేశమైన నవతారెడ్డి శేరిలింగంపల్లిలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులను గూర్చి కొద్దిసేపు చర్చించారు. అనంతరం శేరిలింగంపల్లి పరిధి చందానగర్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవకే అంకితమై రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ ఆశయాలకు అభిమానిగా మారి పార్టీలో చేరనున్నానని, నవంబర్ రెండవ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు భారీగా అనుచరగణంతో కలిసి పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని సభ్యత్వాన్ని స్వీకరించనున్నట్లు ఆమె తెలియజేశారు. యావత్ తెలంగాణ రాష్ట్రంతోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సైతం బిఆర్ఎస్ ట్రెండు కొనసాగుతుందని, ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా... ఓటర్లను మభ్యపెట్టి అక్రమంగా గెలిచినా తెలంగాణ ప్రజలు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించి రానున్న ఎన్నికలలో అధికారాన్ని కట్టబెడతారని జోస్యం చెప్పారు.

## చంద్రయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- కార్యకర్తకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన నేతలు
- అంతిమయాత్రలో పాడే మోసిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్-మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా



**తలకొండపల్లి అక్టోబర్ 28(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు పెరుమండ్ల చంద్రయ్య(45) అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. ఇటీవల చంద్రయ్య అనారోగ్యంతో హైదరాబాద్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం విషయాన్ని తెలుసుకున్న నాయకులు వారి స్వగృహానికి చేరుకొని చంద్రయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పిస్తూ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తన వ్యక్తిగతంగా రూ,3 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. చంద్రయ్య అంతిమయాత్రలో ఉప్పల వెంకటేష్,పద్మ నరసింహా పాల్గొని పాడె మోసి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. చంద్రయ్య మృతి వ్యక్తిగతంగా నాకు పార్టీకి తీరని లోటు అని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తన వంతు సహకారం ఉంటుందని హామి ఇచ్చారు. అలాగే తలకొండపల్లి భాజపా మండల అధ్యక్షులు తిర్మణి రవి గౌడ్, నాయకులు కలిసి మృతుడు చంద్రయ్య,కు పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం రూ,3 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఎస్.పాండు, నీలకంఠ పాండు,పద్మ అనిల్,రాజు,జర్నలిస్టులు దరువుల శంకర్,విష్ణువర్ధన్ యాదవ్, తిరుపతి,తూర్పు శ్రీను,మహేష్, గణేష్, బంధువులు, స్నేహితులు, నాయకులు, ప్రజలు, అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఫీజు రియంబర్స్మెంట్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి



**ఉప్పల్ అక్టోబర్ 28 (జనంసాక్షి):** పేద విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియం బర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రామంత పూర్‌లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠా యించి నిరసన తెలిపారు. ఈ నిరసన కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు విద్యార్థులను పక్కకు పంపించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు, పోలీసుల మధ్య తోపులాట జరిగి, కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఓయూ అభివృద్ధికి సీఎం ఆదేశాలు, ఉన్నత స్థాయి కమిటీ పరిశీలన



**ఓయూ అక్టోబర్ 28 (జనంసాక్షి):** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని (ఓయూ) అగ్రగామి విద్యాసంస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి కమిటీ ఓయూలో పర్యటించింది. సీఎం ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రణాళికలను సిద్ధం చేసేందుకు సీఎం సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని బృందం క్యాంపస్లోని పలు కళాశాలలు, మౌలిక వసతులను పరిశీలించింది. హాస్టళ్లు సహా ఇతర మౌలిక సదుపాయాలపై బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసింది.

## సూర్య నగర్ కాలనీ రోడ్లను పరిశీలిస్తున్న కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని సూర్య నగర్ కాలనీ ఫేస్ 1లో నూతన సిసి రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభంకానున్న సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి లెవెల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, కాలనీ అధ్యక్షులు అనంతుల వెంకటేష్ గౌడ్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే పలు విమానాలు రద్దు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** అక్టోబర్28, 2025న ఆంధ్ర ప్రదేశ్ తీరప్రాంతంలో తుఫాన్ ప్రభావం కారణంగా, విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి మార్గాల్లో పలు విమానాలు రద్దు అయ్యాయి. 3 ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఇండిగో సంస్థలు ముందుగానే ప్రయాణికులకు సమాచారం అందించాయి. విశాఖ నుంచి హైదరాబాద్ కుఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ రద్దయిన విమానాలు హైదరాబాద్ నుండి విజయవాడకు రద్దయిన వెళ్లి విమానాలు, అలాగే ఇండిగో విమానయ సంస్థ రద్దయిన విమానాలు 15 విశాఖ, రాజమండ్రి, విజయవాడ నుంచి హైదరాబాద్‌కి రద్దయి రాని విమానాలు, 15 హైదరాబాద్ నుంచి విశాఖ రాజమండ్రి విజయవాడకు రద్దయిన వెళ్ళు విమానాలు రద్దయ్యాయి. అయితే, హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో అన్ని ఇతర కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయి.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి
- నాగిరెడ్డిగూడ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడు ఎర్ర సురేష్



**మొయినాబాద్ అక్టోబర్ 28 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు నాయకులు పని చేయాలని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు కొత్త నరసింహారెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిగూడా గ్రామ అధ్యక్షుడిగా ఎర్ర సురేష్ గ్రామ యూత్ అధ్యక్షునిగా ముంజగల వికాస్ గ్రామ నాయకులు కలిసి ఎన్నుకొని తీర్మానించారు. మంగళవారం నాగిరెడ్డిగూడ బీఆర్ఎస్ నాయకులు నూతన కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని గ్రామ అధ్యక్షుడిగా ఎర్ర సురేష్ కు గ్రామ యూత్ అధ్యక్షునిగా ముంజగల వికాస్ కు అందజేశారు.రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకులు కొత్త నరసింహారెడ్డిలు పాల్గొని వారు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిగూడ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడు ఎర్ర సురేష్ యూత్ అధ్యక్షుడు వికాస్ గ్రామ నాయకులు మనోజ్ కుమార్, నందకుమార్, టీ.రామచంద్రయ్య, ప్రేమ్ రాజ్, జి.కిష్టయ్య, బి.విష్ణు, ఏ.రాజు, కె.వెంకట్, మధు, ఏ.విద్యానంద్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# డెలివరీ సేవలను విస్తరించిన ఫ్లిప్‌కార్ట్ మినిట్స్

**ఖైరతాబాద్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** భారత దేశపు స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, దాని త్వరిత వాణిజ్య సమర్పణ ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ సేవలలో భాగంగా హైదరాబాద్‌లో మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌లను(ఎంఆఫ్ సీలు) ప్రారం భించినట్లు వెల్లడించింది.కేవలం10 నిమిషాల్లో రోజువారీ నిత్యావసరాలను డెలివరీ చేయడంతో పాటుగా వినియోగదారులకు సౌలభ్యం,వేగం, వి లువను నిర్ధారించడం అనే దాని నిబద్ధతను పున రుద్ఘటిస్తోందని అన్నారు. ఈ ఎంఆఫ్ సీలు కాంత రెడ్డి నాగ, మధుర నగర్, నిజాంపేట, కింగ్ కోటి, హై దర్‌గూడ, వనస్థలిపురం మరియు ఇతర ముఖ్య మైన మెట్రోపాలిటన్ ప్రాంతాలలో ఉన్నాయి, వీటి లో కిరాణా మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, అనేక ఇతర విభాగాలలో విస్తృత శ్రేణిలో ఉత్పత్తులను అందు బాటులో ఉంచిందన్నారు. వినియోగదారుల విభి న్న అభిరుచులకు తగినట్లుగా, అమ్మమాస్, సిద్ది పేట, ఎవ్రీడే, కోథాస్, ఫ్రీడమ్ ఆయిల్ వంటి అనేక స్థానిక ప్రసిద్ధ బ్రాండ్‌లు ఇప్పుడు వినియోగదారు లు ఎంచుకోవడానికి అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్‌లోని అధిక డిమాండ్ ఉన్న జోన్‌లకు సేవలందించడానికి వ్యూహాత్మకంగా ఏ ర్పాటు చేసిన ఈఎంఆఫ్ సీలు, రోజువారీ నిత్యా వసరాలు, తరచుగా ఆర్డర్ చేసే ఇతర విభాగాలలో విస్తృత శ్రేణి ఎంపికలను అందిస్తుందని అన్నారు. ఇవి హైపర్‌లోకల్ డెలివరీలకు మద్దతు ఇవ్వడాని కి రూపొందించ బడ్డాయని అన్నారు. ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులకు తాజా పండ్లు, కూరగాయలను అందుబాటులో ఉంచడానికి హైదరాబాద్ అంత టా వెయ్యికి పైగా స్థానిక విక్రేతలు, రైతు-ఉత్పత్తి సంస్థలతో(ఎఫ్పీఓలు) కలిసి పనిచేస్తుందని అన్నారు.

బలమైన సరఫరా గొలుసు నెట్‌వర్క్‌లు ఏఐ ఆధారిత డిమాండ్ అంచనాల మద్దతుతో, ఫ్లిప్‌కా ర్ట్ మినిట్స్ స్థిరమైన వృద్ధిని సాధించటానికి, దీర్ఘ కాలిక వృద్ధి కోసం జాతీయ మార్కెట్‌కు అవకాశా లు అందించేటప్పుడు వ్యూహాత్మక మార్గదర్శక త్వంతో వారిని సన్నద్ధం చేయడానికి రైతులతో దగ్గరగా పనిచేస్తుందని అన్నారు.

## పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించిన ఎల్బీనగర్ డిసిపి డాక్టర్ అనురాధ



**హయత్ నగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పోలీసు సంస్మరణ వారో త్సవాల సందర్భంగా ఎల్బీనగర్ డిసిపి డాక్టర్ అనురాధ ఐపీస్, హయ త్ నగర్ పరిధి లక్ష్మారెడ్డిపాలెం లోని మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి సందర్శించి, పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన, ధైర్యవంతులైన పోలీసు సిబ్బందికి వారు నివాళులు అర్పించారు. ప్రాణా లను లెక్కచే యకుండా విధులను నిర్వహిస్తున్న పోలీసులను వారు అభినం దించా రు. కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని తనవంతు ప్రయత్నంగా వారి సమస్యలు తీర్చుతాను అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, హయత్‌నగర్ సిఐ నాగరాజు గౌడ్, కమ్యూనిటీ వాసులు,పాల్గొన్నారు.




ఉప్పల్ (జనంసాక్షి): హైదరాబాద్‌లో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు గారి తండ్రి శ్రీ తన్నీరు సత్య నారాయణ స్వర్గస్తులైన విషయం తెలిసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి వనస్థలిపురం ఏసిపిపి కాశీ రెడ్డి



**హయత్‌నగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగం గా అమరవీరు లను స్మరించుకుంటూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నుండి గురద్వార్ రోడ్డు, రైతు బజార్, గణేష్ టెంపుల్ మీదుగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం ఏసిపి పి కాశీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భం గా కాశిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల కోసం, విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేనివని వారు కొనియాడారు. ప్రాణాలను లెక్క చేయకుండా విధులను నిర్వహిస్తున్న పోలీసులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, మీర్ పేట్ ఇన్స్పెక్టర్ శంకర్, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, వనస్థలిపురం డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్స్, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



# పారదర్శకం గా స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ పనులను పూర్తి చేస్తాం

## కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్, ఆగమయ్య నగర్ కాలనీ వద్ద 3 నెలలుగా నిలిచిపోయిన స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ పనులు తిరిగి ప్రారంభమయ్యే దిశగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులు, ఆగమయ్య నగర్, హకీమాబాద్ కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. పరిస్థితిని సమీక్షించి కాలనీల మధ్యగా పోయే స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ మార్గం పై స్థానిక వాసుల నుండి వచ్చిన అభ్యంతరాల నేపథ్యం లో ప్రజల అభిప్రాయాలను స్వయంగా విని, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సమగ్ర స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇట్టి ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వలు, ముంపు సమస్యలు గతంలో ఎన్నో సార్లు ప్రజలకు ఇబ్బందులు కలిగించాయని ఈ సారి మాత్రం ప్రజలతో చర్చించి, శాస్త్రీయ లెవెల్స్ ప్రకారం డ్రైన్ లైన్ పనులు చేస్తామని ఇరువురికీ న్యాయం జరిగేలా పారదర్శక ప్రణాళికతో ముందుకు వెళ్తామని వారు తెలిపారు. ఆగమయ్య నగర్, హకీమాబాద్ కాలనీల రెండు వర్గాల విన్నపాలను సవివరంగా విని ఇరువురికీ న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. స్థానిక కాలనీ వాసుల నిర్ణయాల



మేరకు జిహెచ్ఎంసి అధికారులతో మరొకసారి సమావేశమై లెవెల్స్‌ను నిర్ణయించి స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ పనులు వేగంగా పూర్తి చేయాలని వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ శాఖ ఈ ఈ రమేష్ బాబు, డి ఈ కనకయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ సీతారాం, స్థానిక కాలనీ వాసులు పండుగ కరుణాకర్, యాదయ్య, ముక్రమ్ భాయ్, ఖాసిం, వసుధారెడ్డి, సుజాత, శ్రీరాములు, పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్‌లో బస్తీ దవాఖాన ప్రారంభం

- నిరుపేదలకు మెరుగైన వైద్యం
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మాతపూర్ దర్గాలో కొత్తగా నిర్మించిన బస్తీ దవాఖానాను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి బస్తీలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. కిస్మాతపూర్ ప్రాంత ప్రజలకు ఇప్పుడు ఉచితంగా నాణ్యమైన వైద్య పరీక్షలు, మందులు, ఆరోగ్య సేవలు లభిస్తాయని చెప్పారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మౌలిక వసతులు, వైద్యం, విద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, వైద్యాధి కారులు, అధ్యక్షులు కృష్ణారెడ్డి, పిఏసిఎసి చైర్మన్ రాందాస్ ముదిరాజ్, మాజీ మేయర్ బి.మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు గోకరి సురేష్ గౌడ్, సుమన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని పోలీసులు ఘన నివాళ్ళు అర్పిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రక్తదాన శిబిరాలు, పలు ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులు ఎస్ఏ రైటింగ్, షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు పాల్గొన్నారు. ఆపద కాలంలో పోలీసులు రావాలంటే డయల్ -100కి సమాచారం అందించాలన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 21 నుండి ఈ నెల వరకు 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకి పది రోజులపాటు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని సూచించారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ



చికిత్స అందించడం గురించి, అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, పోలీసులు, విద్యార్థులు ఉత్సావంతంగా పాల్గొన్నారు.

# నెరవేరిన తండావాసుల కళ

- బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు
- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన తండా వాసులు



**కేశంపేట, అక్టోబర్ 28 (జనంసాక్షి)** : గ్రామపంచాయతీ నాగుల గడ్డ తండా వాసుల ఎన్నో ఏండ్ల కళ నెరవేరింది. తండాకు బీటీ రోడ్డు లేక తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయాన్ని కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. మండల కేంద్రం నుండి షాద్ నగర్ కు వెళ్లే పిడబ్ల్యుడి రోడ్డు నుండి నాగుల తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణాని కిఎస్‌డి ఎఫ్ నిధులు ఒక కోటి 47 లక్షల రూపాయలు మంజూరు చేశారు. బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీస కరుణాకర్ రెడ్డితో పాటు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మగౌరవం పై దాడిచేస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాము

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**మల్కాజిగిరి,అక్టోబర్ 28(జనంసాక్షి):** సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1న హైదరాబాదులో జరగబోయే దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేరెడ్ మెట్ లోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై దాడి జరిగినప్పుడు సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని, పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు, నాయకులు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదని,ఇలాంటి రాజకీయాన్ని మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ పై నేషనల్ హెరాల్డ్ కేసులు అయినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ,జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుంచి సెక్రటేరియట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విలేకరు




అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ నరేంద్ర మోడీ దాడిని వ్యతిరేకించారని,దాడిని రాజ్యాంగంపై దాడిగా పరిగణించారని,మా ఆత్మగౌరవాన్ని,రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానిస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాం ఎంతటి ఉద్యమమైన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్, బచ్చలకూర స్వామి, సలోమి,రాసమల్ల యాదగిరి, బత్తిని శివ, ముత్తిపాక శ్రీనివాస్ సిలివేరు శీను, బండారి సాయి, కోరిపాక అంజి,మందుల శ్రీధర్, బాల నరసింహ,పరశురాం, కృష్ణ, పిఏ సీను,నర్సింగ్ రావు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద

## అన్నప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా అల్వాల్ కు చెందిన చిన్ని పెద్దమ్మ చంద్రయ్య దంపతులు 25 బియ్యం, అలాగే తుంకుంట గ్రామానికి చెందిన బాబురావు దంపతులు 25 కిలోల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ప్రతి ఒక్కరు మెడిటేషన్ చెయ్యాలి



**కోట్ పల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి):** క్వాంటం లైఫ్ యూనివర్సిటీ ఫౌండర్ డాక్టర్ న్యూటన్ కొండవీటి మర్యాద పూర్వకంగా కలుసుకున్న ధరూర్ సీఐ రఘురామ్, కోట్‌పల్లి ఎస్ఐ శైలజ ఈ సందర్భంగా క్వాంటం లైఫ్ యూనివర్సిటీ ఫౌండర్ డాక్టర్ న్యూటన్ కొండవీటి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ధ్యానం చెయ్యాలని అన్నారు.. నవం బర్ 24న క్వాంటం లైఫ్ యూనివర్సిటీ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పెద్ద ఎత్తున్న ధ్యానులు హాజరు అవ్వబోతున్నారు అని అన్నారు.. ఆదేవిధంగా ధరూర్ సీఐ రఘురామ్, కోట్ పల్లి ఎస్ఐ శైలజ లను ఆహ్వానించారు.. చుట్టుపక్కల ఉన్నా నాగసంపల్లి, బీరోల్, మైలారం దేవారంపల్లి, కరీంపూర్, మోత్కుపల్లి, బార్వద్, రాంపూర్, జిన్నారం, కంకనలపల్లి, కోట్ పల్లి, బంటారం, తొరమామిడి, వికారాబాద్ తోపాటు వివిధ రాష్ట్రాల, విదేశాల నుండి, ధ్యానులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొన్నారని ఆయన ఈ సంద ర్భంగా తెలిపారు.. ధరూర్ సీఐ రఘురామ్, ఎస్ఐ శైలజ లతోపాటు, ఆచార్య మిషన్ పవన్ కుమార్, నిర్మల,పలువురు ధ్యానులు ఉన్నారు.

# రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలి

- సబ్ కలెక్టర్ కు వినతిపత్రం
- భారతీయ జనతా పార్టీ నేతలు



**తాండూరు అక్టోబర్ 28(జనంసాక్షి):** రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలని భారతీయ జనతా పార్టీ నేతలు పేర్కొన్నారు.మంగళవారం తాండూర్ పట్టణం లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రైతులకు పాడి పంట రభి పంట సీజన్ సన్న వడ్లకు బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తాండూర్ ఉప కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ నాయకులు మాట్లాడుతూ.. గత రభి సీజన్ సన్న వడ్లకు ప్రకటించిన బోనస్ కె దిక్కులేదు కానీ మళ్ళీ ఈ ఖరీఫ్ సీజన్ సన్న వడ్లకు తూకం వేస్తున్న ప్రభుత్వంకు చిత్త శుద్ధి లేదన్నారు. గతంలో ప్రకటించిన బోనస్ నీ రైతుల ఖాతాలో ఎప్పుడు వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు అలాగే గత సీజన్ లలో రైతులకు మొండి చెయ్ చూపిన ప్రభుత్వంకీ నిర్లక్ష్య ధోరణి చూపిన అధికారులపై బీజేపీ నాయకులు రైతు సంఘాల నాయకులు అందరు కలిసి అసహనం వెలిబుచ్చారు..అలాగే రైతులకు బోనస్ నీ వెంటనే చెల్లించని చో రాబోయే పక్షం రోజుల్లో సొసైటీల ముందు పెద్ద ఎత్తునా ధర్నాలు చేయడానికి కూడా వెనకాడ బోమని హెచ్చరించారు. బీజేపీ నాయకులు పిర్యాదు చేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సాయి రెడ్డి. సుదర్శన్ గౌడ్ లు జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్ ,యాలాల మండల అధ్యక్షులు గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రమ్యా నాయక్ , జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు,తాండూర్ మండల కన్వీనర్ వడ్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టండి

### అధికారులకు ఎంపీ ఈటల రాజేందర్ ఆదేశం



**ఘట్కేసర్, అక్టోబర్, 28 (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ అఖిలపక్ష నాయకులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని ఆయన నివాసంలో కలిసి ఘట్కేసర్ నేషనల్ హైవే మైసమ్మ గుట్ట దగ్గర అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించినా పనులు జరగడం లేదని ఈటెల ని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ఇట్టి విషయాన్ని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఫోన్ చేసి అడగడం జరిగింది. అధికారులు చెప్పిన మాట... మైసమ్మ గుట్ట దగ్గర అండర్ బ్రిడ్జి సాంక్షన్ అనే విషయం నిజమేనని, కొంతమంది నాయకులు మైసమ్మ గుట్ట దగ్గర అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు చేపట్టవద్దని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు ఎంపీ కి దృష్టికి తేవడం జరిగింది. వెంటనే ఎంపి స్పందించి ఎట్టి పరిస్థితిలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాల్సిందేనని అధికారులను ఆదేశించడం జరిగింది. అక్కడికి వెళ్లిన అఖిలపక్ష నాయకులు. బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ , బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ మాట్లాడుతూ.. కొంతమంది స్వార్థపరులు మున్సిపాలిటీ అభివృద్ధి నీ అడ్డుకుంటున్నారని వారి స్వార్థ ప్రయోజనాలకు అధికారాన్ని వాడుకుంటున్నారని. మైసమ్మ తల్లి ఘట్కేసర్ ప్రజలకు ఆరాధ్య దేవత అటువంటి ఆరాధ్య దేవతకి పోయే దారిని అడ్డుపడడం ఎంతవరకు సమంజసం మైసమ్మ గుట్ట ప్రాంతవాసులు ఎంతమంది రోడ్డు ప్రమాదంలో చనిపోయారో వారికి తెలియదా?. వారికి కళ్ళు ఉన్నాయా లేవా?. మైసమ్మ గుట్ట జాతర కు వచ్చే భక్తులకు, మైసమ్మ గుట్ట పాంతలో నివసిస్తున్న ప్రజల ఆవేదన బాధలు వారికి కనిపించడం లేదా?. అని ప్రశ్నించారు. ఎవరైతే మైసమ్మ గుట్ట దగ్గర అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగకుండా అధికారులకు వినతిపత్రం ఇచ్చి అడ్డుకుంటున్న వారి భరతం పడతామని, త్వరలో ప్రజల ముందు వారి పేర్లను పెడతామని, అట్టి నాయకులను ప్రజలే శిక్షిస్తారని ఇకనైనా కుళ్ళు, కుతంత్రాలు మాని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని లేకపోతే ప్రజలు మీకు తగిన సమయంలో బుద్ధి చెప్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, మైసమ్మ గుట్ట ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# హుండీ ఆదాయం లెక్కింపు



**మల్కాజిగిరి అక్టోబర్ 28 (జనంసాక్షి):** మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను మంగళవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కించగా 3,78,278 రూపాయలు 68 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారిఎబి రవీంద్ర రెడ్డి ఒక ప్రకటనలనటక తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు , సానాధి శంకర్,హేమంత్ కుమార్, వి.రవీంద్ర రెడ్డి, వి ఆగొండ చారి, సురేష్ కుమార్ సింగ్, కె సంజయ్ కుమార్, రత్నాకర్ రావ్ , భక్తులు గాంధీ , రత్నమాల, రత్న మాణిక్యం, కామేశ్వర రావు, సుధీర్,లక్ష్మణ్, ప్రతిభ, బి.లలిత , శేష రత్నం, సునీత,స్వప్న,జ్యోతి,ఖాష్మభీ, సుజాత,బిందు, లలిత, గిరీష్ పద్మావతి, తదితర భక్తులు పాల్గొన్నారు.

## చిట్టి గిద్ద గ్రామంలో

# శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..!!

- శిలానాబి ప్రతిష్ట మహోన్నోత్సవం..!
- రాకంచెర్ల ఉమ్మెత్తల పీఠాధిపతి పూజ శ్రీ వెంకట దాసు ల ఆధ్వర్యంలో బుధవారంసంకీర్త భజనలు..!!



**నవాబుపేట అక్టోబర్ 28 (జనంసాక్షి):** నవాబుపేట మండలం పరిధిలోని చిటిగిద్ద గ్రామంలో శిలానాబి ప్రతిష్ట మహోత్సవం ఉమ్మెత్తల పీఠాధిపతి పూజ శ్రీ వెంకట దాసు పురోహితులు రవికుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మంగళవారం,బుధవారం, గురువారం వరకు కొనసాగుతుందని మండపల అర్చకులు రవికుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ స్వస్తి శ్రీ చంద్రనామా విశ్వ వాసు నామ సంవత్సరం, కార్తిక శుద్ధ షష్టి మంగళవారము 28 తేదీ నుండి కార్తిక శుద్ధ నవమి గురువారం 30 తేదీ వరకు మూడు రోజులు జరుగును. 28 మంగళవారం నాడు ఉదయము ఆరు గంటలకు అఖండ దీపారాధన. ప్రార్థన, గణపతి, గౌరీ పూజ, దీక్షక్ కంకణము, ధ్వజరోహన ము, గోమాత పూజ, ఆంజనేయ స్వామి, చందన దారము, నవగ్రహా పూజ, స్వస్తి పుణ్య వాహనము సర్వతో భద్ర మండపము. గ్రామ దేవత ఆరాధన, అంకురార్పణ, యాగశాల ప్రవేశము, లక్ష్మి గణపతి ఆహ్వానము, మూలమూర్తుల ఊరేగింపు, జలాదిహానం, హనుమాన్ చాలీసా పారాయణం, భజన కీర్తన లు 29న ఉదయం మండపారాధన, లక్ష్మి గణపతి హెూమం, మూల మంత్ర వాహనము, మూలమూర్తికి సహస్త్ర, కళాశాభిషేకం, వివిధ ప్రసంగ కార్యక్రమాలు ధాన్యాదివానము, మంగళ హారతి, తీర్థం ప్రసాదం వితరణ, సాయంత్రం కాలమున మండపారాధన పుష్పాదివానము, పాలా దివానము, షాయాదివానము, వివిధ గ్రామాల నుండి రాకమచర్ల భజన కీర్తనలు భక్తులు నిర్వహిస్తారు. 30న గురువారం స్థాపిత మంట ఆరాధన, యంత్ర స్థాపితం, దత్తాత్రేయ స్వామి వాహనం విగ్రహం ప్రతిష్ట, స్వామివారి అలంకరణ, ధర్మాసనం, అర్చనలు తీర్థం ప్రసాద వితరణ గ్రామంలోని ప్రజలందరూ అంగరంగ వైభవంగా బజాలు, డప్పుల దరువులు గ్రామమంతా మైకుల చప్పుడుతో అందరూ ఈ కార్యక్రమానికి హాజరు అయ్యికావున 3.రోజులు జరిగే కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూగ్రామస్తులందరూ శిలానాబి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ యువకులు గ్రామస్తులు అమ్మలు అక్కలు అందరూ హాజరై ఈ మూడు రోజుల జరిగే కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కార్యక్రమం నిర్వాహకులు పేర్కొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### యాచారం మండల పశువైద్య అధికారి రేఖ



**యాచారం, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పాడి రైతులంతా తమ పశువులకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రేఖ చెప్పారు. మంగళవారం మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామంలో 125 ఆవులకు, 62 గేదెలకు మొత్తం -187 పశువులకు గాలికొంటు నివారణ వ్యాధి టీకాలు వేశారు. పశువులకు సంక్రమించే వ్యాధులలో గాలికుంటు వ్యాధి ఒకటి అన్నారు. ఈ వ్యాధి రావడంతో పశువులు నీరసంగా ఉంటాయని చెప్పారు. వ్యాధి నివారణకు రైతులంతా తప్పకుండా పశువులకు టీకాలు వేయించాలన్నారు. టీకాలు వ్యాధి వ్యాధిని నిరోధించడంలో దోహదపడుతుందన్నారు. వ్యాధి రాకుండా నివారించడానికి ఉత్తమ మార్గం టీకాలు వేయించడమే అన్నారు. వ్యాధి నివారణకు ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- ఫీజులు చెల్లించక మూతపడుతున్న కాలేజీలు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో దాదాపుగా 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదం
- నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడుతాం
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**తాండూరు అక్టోబర్ 28(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు తాండూర్ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి డిమాండ్ చేశారు. ఫీజు బకాయలు కారణంగా వేల కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు చదువును కొనసాగించలేక పోతున్నారు అని అన్నారు, కళాశాల యాజమాన్యాలు కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. విద్యార్థుల ఫీజులు రాకపోవడంతో ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేక పోతున్నారు. ల్యాబ్‌లు, హాస్టల్‌లు, లైబ్రరీలు సరిగా నిర్వహించలేక విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే రాష్ట్రం లో 14 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను చదువిస్తున్నా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం విచారకరం అని అన్నారు.ది ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అయ్యర్ ఇన్స్టిట్యూషన్స్ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే నవంబర్ 3వ తేదీ నుండి విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇచ్చిన విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.900 కోట్లకు పెగా ఫీజురీయింబ ర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, భవి ష్యత్తులో ఇలాంటి ఆలస్యం జరగకుండా శాశ్వత పద్ధతి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే, విద్యా ర్థులు, బీసీ సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రాజ్‌కుమార్ హెచ్చరించారు.

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్





**చేవెళ్ల, అక్టోబర్ 28 (జనంసాక్షి):** బకాయి ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో వివిధ కళాశాల విద్యార్థులతో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో బకాయిలు పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నారని అన్నారు. హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు, రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు. విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ నీరాజకీయ అసెంబ్లీ ముట్టడిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లు మంత్రులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ ధారా పవన్ కళ్యాణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, చందు, వివేకానంద, హరికృష్ణ, ఆకాష్, వెంకటేష్, నరేష్, శివ, మణిదీప్, చేవెళ్ళలోని వివిధ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చట్ పూజ బీహారీలకు ఎంతో ప్రాముఖ్యమైనది

కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 (జనంసాక్షి) :** చట్ పూజ బిహారీల కు ఎంతో ప్రాముఖ్యమైనదని జగద్గి రి గుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలు కుల జగన్ అన్నారు. మంగళవారం మగ్దుమ్ నగర్ లోని బిహారీ బస్తీలో స్థానిక బిహారి సోదరులు నిర్వహిం చిన చట్ పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్లో బీహార్ ప్రజలు వేల సంఖ్యలో నివసిస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో చట్ పూజ కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బిహారి బస్తీలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కుల మతాలకతీతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపులు గౌడ్, సాయిలు యాదవ్, శ్రీధర్, మహంకాళి, సాంబయ్య, భాస్కర్, స్థానిక బిహారి సోదరులు ముఖేష్, రాజ్ కుమార్ సింగ్, గుల్జాన్, రితీష్, కుందన్, సుభాష్, హరిలాల్ సింగ్, సత్యనాథ్ యాదవ్, సురేందర్ సింగ్ యాదవ్, జమునాత్ శర్మ, రాజ బలి, శోభన్, పునీత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**పరిగి, అక్టోబర్ 28 (జనంసాక్షి):** కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం డాక్టర్ మనిష్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఆరోగ్యంగా ఉండేందుకు శారీరక వ్యాయామం, ధ్యానం అవసం˘మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుప్పలి ఆనంద్ కుమార్, ఉపా ధ్యాయులు శ్రీనివాస్, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల ఒప్పందం మేరకే ఆలయాన్ని కాపాడుకుందాం

- దేవాలయం అందరికీ ఉపయోగకరమైనది
- కంపెనీ ప్రతినిధి తిట్టేపు మల్లారెడ్డి



**మోమిన్ పేట 28 సాక్షి (జనంసాక్షి):** గ్రామస్తుల ఒప్పందం మేరకే ఆలయాన్ని పరిరక్షిద్దామని కంపెనీ ప్రతినిధి చిట్టం మల్లారెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామస్తులు మైసమ్మ దేవాలయం గురించి ఆందోళన చెందుతున్న దృష్ట మంగళవారం కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి టీజీఐఐసీ యాజమాన్య బృందం సందర్శించగా జిల్లా బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి, మోమిన్ పెట్ సిఐ వెంకట్, ఆధ్వర్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారించగా గ్రామస్తుల అభిప్రాయాలు కంపెనీ ప్రతినిధుల అభిప్రాయాలు సేకరించగా దేవాలయానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా రోడ్డు నిర్మాణ పనులను చేసుకుంటామని కంపెనీ ప్రతినిధులు మాటివ్వడంతో ఎంకతల గ్రామ రైతులు శాంతించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి చిట్టం మల్లారెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నామని దేవాలయం అడ్డువచ్చిన దానిని రక్షించి నిర్మాణ పనులు కొనసాగిస్తామని దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. దీనితో ఎన్కతల గ్రామస్తులు శాంతించి వెళ్ళిపోయారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

– సీఐ నందీశ్వర్ రెడ్డి



**యాచారం, అక్టోబర్ 28 (జనంసాక్షి):** రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీసు, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీం పట్నం ఏసీపి కేపీవి రాజు ఆదేశాల మేరకు సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో గత కొన్ని నెలలుగా తరచుగా జరిగే ఆక్సిడెంట్‌లను నివారించే కార్యక్రంలో బాగంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహి స్తున్నట్లు సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. యాచారం పోలీసు స్టేషన్ పరిదిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇప్పటి వరకు 175 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయాయని వారిలో ఇప్పటి వరకు 170 మందిని కోర్ట్‌లో యందు హాజరు పరిచి ఫైన్ రూ.2 వేల నుండి రూ.6 వేల వరకు ఫైన్‌లు కట్టించి,ని కౌన్సిలింగ్‌కు పంపిం చామన్నారు. ఇందులో బాగంగా ఇద్దరు వ్యక్తులకు జడ్జ్ ఒక రోజు ట్రాఫిక్ డ్యూటిని చేయ మని ఆదేశించారని వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పాల్పడితే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని చెప్పారు.

## గుడిమల్కాపూర్ అభివృద్ధికి మంత్రిని కలిసిన ఏఎంసి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్

తలారి మల్లేష్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,అక్టోబర్ 28 (జనంసాక్షి):** గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కమిటీ సభ్యులతో చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజు కలిశారు. ఈ సందర్భంగా కమిటీ అభివృద్ధి పనులు, సమస్యలపై మార్కెటింగ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి మార్కెట్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, త్వరలో మార్కెట్‌ను అజీజ్‌నగర్‌కు మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డైరెక్టర్లు మునీర్,మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## 'ఉడాన్ 2025 - సోరింగ్ బియాండ్ డ్రీమ్స్ టువార్డ్స్ ఎక్సలెన్స్'లో విద్యార్థులకు సత్కారం

**హైదరాబాద్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ విద్యార్థులు ఎంబీబీఎస్, బీడీఎస్, ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక కోర్సుల్లో ప్రవేశాలు పొందిన సందర్భంగా బంజారా హిల్స్ లో ఉన్న కుమ్రం భీము ఆదివాసి భవన్‌లో నిర్వహించిన 'ఉడాన్ 2025 – సోరింగ్ బియాండ్ డ్రీమ్స్ టువార్డ్స్ ఎక్సలెన్స్' కార్యక్రమంలో సత్కరించా రు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు జనాబ్ మహ్మద్ అలీ షబ్బీర్ సాహెబ్, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్, ప్రెసిడెంట్ జనాబ్ మహ్మద్ ఫహీమ్ముద్దీన్ ఖురేషీ సాహెబ్, మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, టీజీఎంఆర్ఈఐఎస్ కార్యదర్శి జనాబ్ బీ షఫీఉల్లాహ్ సాహెబ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొత్తం యాభై మంది విద్యార్థులను సన్మానించారు. వీరిలో పదకొండు మంది ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాలు పొందారు. 36 మంది ఎంబీబీఎస్, ముగ్గురు బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందారు. ఈ సందర్భంగా సంస్థ, విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రుల మధ్య రిలేషన్ బలపరచడానికి రూపొం దించిన 'టీఎం ఆర్ఈఐఎస్ టైమ్స్' న్యూస్‌లెటర్ విడుదల చేశారు. టీజీఎం ఆర్ఈ ఐఎస్‌లోని అన్ని విద్యా సంస్థల్లో సమర్థత, బాధ్యతా యుత వ్యవస్థ ను కొనసాగించేందుకు రూపొందించిన ఇనిస్టిట్యూ షనల్ మాన్యు వల్, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసిడుర్స్ ను ప్రారంభించారు.

